# జిల్లా సహకార కేంద్ర బ్యాంకు,

## నాగమల్లితోట, కాకినాడ

**<u>టెండర్ ప్రకటన</u>**

టెండరు తేది : 15-10-2023

ముగియు తేది : 20-10-2023

టెండరు వాల్యు : రూ.3.61 కోట్లు

పని పేరు : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, రాజమండ్రి బ్రాంచి (శ్యామలా థియేటర్ ఎదురుగా),

భవన నిర్మాణము కొరకు

స్టిల్ట్, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోరు నిర్మించుటకు మాయొక్క స్పెసిఫికేషన్ ప్రకారము మా యొక్క ఇంజినీర్ పర్యవేక్షణలో నిర్మించుటకు అనుభవజ్ఞులు అయిన గవర్నమెంటు సివిల్ కాంట్రాక్టర్స్ గాని, రెప్యూటెడ్ బిల్డర్స్ గాని అర్హులు.

మా యొక్క ఇంజనీరు నిర్దేశిత స్పెసిఫికేషన్స్ ప్రకారము నిర్మించుటకు టెండర్లు కోరడమైనది. టెండరు షెడ్యూలులో మాయొక్క స్పెసిఫికేషన్ ను రాజమండ్రి బ్రాంచి నందు గాని బ్యాంకు వెబ్ సైట్ నందు గాని పొందవలెను.

టెండర్ షెడ్యూలుతోపాటు 1% డిపాజిట్‌గాకట్టవలెను. లోయస్టు టెండరు వారికి తప్పా మిగతావారికి డిపాజిట్ వెనక్కి తిరిగి ఇవ్వబడును. గవర్నమెంటు సివిల్ కాంట్రాక్టర్స్ గాని, రెప్యూటెడ్ బిల్డర్స్ గాని వారికి సంబందించిన రిజిస్ట్రేషను కాఫీ జతచేయవలెను.

సదరు సీల్డ్ టెండర్లు సమర్పించుటకు ఆసక్తి గల వారు ఈదిగువ చూపిన షరతులతో సదరు సీల్డ్ టెండర్లు సమర్పించవలసినదిగా తెలియజేయడమైనది.

**<u>షరతులు :</u>**

1. డి.సి.సి.బ్యాంకు యొక్కరాజమండ్రి బ్రాంచీ నందు బ్యాంకు ప్యానల్ ఇంజనీరు వారి ప్లాన్, ఎస్టిమేషన్ ప్రకారం నూతన భవనము నిర్మాణము చేపట్టుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.
2. సదరు నూతన భవన నిర్మాణంనకు బ్యాంకు ప్యానల్ ఇంజనీరు వారు వేసిన ప్లాన్ ప్రకారం అన్ని పూర్తి సదుపాయంలతో భవన నిర్మాణం పూర్తి చేసి ఇవ్వవలెను.
3. భవన నిర్మాణంనకు అంచనా విలువ రూ.3,05,83,000/- లు మరియు GST 18% రూ.55,04,940/- లు వెరశి మొత్తం రూ.3,60,87,940/- లు.
4. సదరు రాజమండ్రి బ్రాంచి భవనం నిర్మాణం నిమిత్తం టెండరు దాఖలు చేయువారు ధరావత్తు రుసుము క్రింద రూ.3,60,000/- లు మొత్తంను డి.సి.సి.బ్యాంకు, రాజమండ్రి బ్రాంచి పేరున దరావత్తు క్రింద డిమాండ్‌డ్రాఫ్ట్‌ను తీసుకొని టెండరు ధరఖాస్తుతో పాటు జతచేయవలెను.
5. సదరు భవనం నిర్మాణంనకు వచ్చిన టేండర్‌లలో తక్కువ మొత్తం టెండర్ వేసిన వారికి మాత్రమే టెండరు ఖరారు చేయబడును.

6. సదరు భవన నిర్మాణంను 9 నెలల లోగా పూర్తి చేసి బ్యాంకునకు అప్పగించవలెను. అనగా 6 నెలల లోపల 50% నిర్మాణంను ను 2 నెలల లోపల 75% నిర్మాణంను 1 నెల లోపల 100% నిర్మాణంను పూర్తి చేసి బ్యాంకునకు అప్పగించవలెను.
7. సదరు నిర్మాణంను పూర్తి పారదర్శకతతో 100% నాణ్యతతో పూర్తిచేయవలెను.
8. టెండరు ధరఖాస్తు చేయుటకు గాను పూర్తి వివరములు కొరకు రాజమండ్రి లో గల బ్యాంకు బ్రాంచి మేనేజరు వారిని సంప్రదించి ప్లానును, ఎస్టిమేషనును పొందవలెను. లేదా బ్యాంకు వెబ్సైటు www.dccbkakinada.in నందు కూడా పొందవచ్చును.
9. కావున ఆశక్తిగల వారుపైన తెలియజేయబడిన షరతులకు లోబడి సదరు బ్రాంచి భవనము నిర్మాణంనకు ది. 25.10.2023 వ తేదీ మధ్యాహ్నం 4.00 గంటలలోగా టెండర్లను బ్యాంకు కేంద్ర కార్యాలయము, నాగమల్లితోట, కాకినాడనందు ఏర్పాటు చేయబడిన టెండరు బాక్సులో వేయవలెను.
10. **బ్యాంకు భవనము నిర్మాణం నిమిత్తం టెండర్ల నిర్వాహణను ఎటువంటి కారణము చూపకుండా వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు, నిలుపుదల చేయుటకు బ్యాంకునకు పూర్తి అధికారము కలదు. అందు నిమిత్తం ఎటువంటి ఉత్తర ప్రత్యూత్తరములుకు అవకాశం లేదు.**
11. **సదరు పై షరతులకు అంగీకరించిన వారు మాత్రమే టెండరు ధరఖాస్తును దాఖలు చేయవలెను.**

**టెండరు దాఖలు చేయబడి, ఖరారైన పిమ్మట భవన నిర్మాణమునకు ఈ దిగువ చూపిన విధముగా నిధులు విడుదల చేయబడును.**

1. **భవన నిర్మాణ నిమిత్తం పనులు ప్రారంభించబడి బేస్ మెంట్ పూర్తి కాబడిన తదుపరి మొదటి వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
2. **స్టిల్ట్, రూఫ్ స్లాబు పనులు పూర్తైన అనంతరం 2 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
3. **గ్రౌండ్ ఫ్లోర్ స్లాబు పూర్తి కాబడిన తదుపరి 3 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
4. **ఫస్ట్ ఫ్లోర్ స్లాబు పూర్తి కాబడిన తదుపరి 4 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
5. **సెకండ్ ఫ్లోర్ స్లాబు పూర్తి కాబడిన తదుపరి 5 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
6. **ప్లాస్టింగ్స్ బ్రిక్ వర్క్సు, వాల్ సీలింగ్సు, ప్లాస్టరింగ్స్, ఆల్ ఫాల్ సీలింగ్స్ పూర్తి కాబడిన తదుపరి 6 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
7. **టైల్స్ ఫ్లోరింగ్, డోర్సు, విండోసు పూర్తి కాబడిన తదుపరి 7 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
8. **ప్లంబింగ్,సానిటరీ, వాటర్ సప్లయ్, ఎలక్ట్రికల్ వైరింగ్ పూర్తి కాబడిన తదుపరి 8 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
9. **ఎమల్షన్ పెయింటింగ్స్, ఫినిషింగ్సు పూర్తి కాబడిన తదుపరి 9 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**
10. **ఎలివేషన్స్, భవన నిర్మాణమునకు సంబంధించిన ఇతర అన్ని పనులు పూర్తి కాబడిన తదుపరి 10 వ వాయిదా సొమ్ము విడుదల చేయబడును.**

**నోట్ :** మరిన్ని ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజరు , రాజమండ్రి వారి సెల్ నెం. 9440427766 ను సంప్రదించవలెను.

ఇట్లు

Sd/-

ముఖ్య కార్యనిర్వహణాధికారి
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు,
నాగమల్లితోట, కాకినాడ.